

సస్యశ్యామలం చేసే బాధ్యత మాది

మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 27 ఏప్రిల్, 2024 | పేజీలు : 5

# రూ.5 కోట్ల విలువగల గంజాయి దగ్ధం

గంజాయి అక్రమ రవాణా చేసినా, విక్రయించినా కఠిన చర్యలు : ఎస్‌పి చందనా



మెయిన్‌లో...




# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

**మే 2న నోటిఫికేషన్ 9 వరకు నామినేషన్ల స్వీకరణ**

**ప్రజాపక్షం/నల్లగొండ :** వరంగల్ ఖమ్మంనల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించినందున పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన కోరారు. శుక్రవారం ఆమె పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం పట్టబదుల ఎమ్మెల్సీ ఎన్నికలకు మే 2న నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని, ఆ రోజు నుండి మే 9 వరకు నామినేషన్ల స్వీకరణ, మే 10న నామినేషన్ల పరిశీలన, మే 13న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. మే 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పట్టబద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం పోలింగ్ ఉంటుందని, జూన్ 5న కౌంటింగ్ ఉంటుందని, జూన్ 8వ తేదీ నాటికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని ఆమె వెల్లడించారు. ఈ ఎన్నికలకు సంబంధించి నల్లగొండ జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించడం జరుగుతుందని, 12 జిల్లాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలు, ఓటర్లు ఉంటారని, 37 మంది ఏఆర్వోలు పట్టబదుల ఎమ్మెల్సీ ఎన్నికల ఏఆర్వోలుగా వ్యవహరిస్తారని తెలిపారు. పట్టబద్రులఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా 600 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 1400 పైబడి ఉన్న పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదించడం జరిగిందని ఆ వివరాలు రావలసి ఉందని ఆమె వివరించారు. మొత్తం 4,91,396 మంది ఓటర్లు ఉన్నారని, పోలింగ్ కేంద్రాలు తదితర అంశాలకు సంబంధించి ఇదివరకే రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగిందని, ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి,వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్, పోలీస్ పరిశీలకులు అమోఘజీవన్ గాంకర్ ,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**ప్రజాపక్షం/నల్లగొండ :** జిల్లాలో పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి,నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన ఎన్నికల పరిశీలకులకు వివరించారు. శుక్రవారం తన చాంబర్‌లో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి, జిల్లా వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్ ,పోలీస్ పరిశీలకులు అమోఘ జీవన్ గాంకర్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు ,జిల్లా ఎస్‌పి చందనా దీప్తి, సూర్యాపేట జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్‌పిలు, పోలీసు, రెవెన్యూ అధికారులతో పార్లమెంట్ ఎన్నికలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా ఎన్నికల ప్రణాళికపై ఆమె పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలు, అసెంబ్లీ సెగ్మెంట్లు, మండలాలు సమస్యాత్మక కేంద్రాలు, ఎన్నికల విధులు నిర్వహించేందుకు నియమించిన సిబ్బంది, నోడల్ టీంలు, తదితర అన్ని అంశాలను క్షుణ్ణంగా తెలియజేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జై శ్రీనివాస్, డిఆర్‌ఓ డి రాజ్యలక్ష్మి తదితరులు హాజరయ్యారు.



# అమరవీరుల స్ఫూర్తి వృథాగా పోదు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** తెలంగాణ సాయుధ పోరాటయోధుల అమరుల స్ఫూర్తి వృథాగా పోదని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు.శుక్రవారం సిపిఐ కార్యాలయంలో మేడే సన్నాహక సమావేశం కామ్రేడ్ జక్కుల రమేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న నియంతృత్వ,మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా బిజెపికి బుద్ధి చెప్పేలా మేడే వేడుకలు నిర్వహించాలని కోరారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.అన్నివర్గాల కార్మికులు ఐక్య మత్యంతో మేడే వేడుకల్లో పాల్గొని కార్మిక సత్తా చాటాలన్నారు.కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కంబాల శ్రీనివాస్,దేవరం మల్లీశ్వరీ,ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్,నాయకులు యల్లావుల రమేష్,దొంతగాని సత్య నారాయణ, సోమగాని కృష్ణ, ఇందిరాల వెంకటేశ్వర్లు, జక్కుల శ్రీనివాస్, దేవరం రవీందర్‌రెడ్డి,కుడితొట్టి స్వామి,బత్తిని మల్లయ్య పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేక మతోన్మాద బిజెపిని గద్దెదించాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక, మతోన్మాద బిజెపి పార్టీని గద్దెదించాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు.శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయం అమరవీరుల స్మారకభవనంలో సిపిఎం మండల కమిటీ సమావేశంలో నూకల లక్ష్మి నరసింహా అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపి ఎన్నికల్లో ప్రజలు చైతన్యవంతంగా ఆలోచించి ఓటు వేయాలన్నారు. అవకాశవాద రాజకీయాలు పెరిగిపోతున్నాయని సంతలో సరుకుల్లాగా ఓట్లుసీట్లు కొనుగోలు చేస్తున్నారని వీటన్నింటిని ప్రజలు గమనించి ఎవరు మంచి నాయకులు ప్రజల కోసం పనిచేసే వారు సమాజ అభివృద్ధి కొరకు పాటుపడే లౌకికవాదులను ఎన్నుకోవాలన్నారు.మతం పేరుతో ప్రజలను మభ్యపెట్టి దేవుళ్ల సెంటిమెంట్‌ను ఉపయోగించుకుని ప్రజలను నమ్మగొలుపుతూ మోసం చేస్తున్నారని అధికారంలోకి వచ్చి ప్రజలను దోచుకుంటున్నారని అన్నారు.మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మేడే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు చందాల భిక్షం, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, వేలంశెట్టి వీరస్వామి,నెట్టె వెంకటేశ్వర్లు,మాదూరి నర్సింహాచారి, ఖాసీం పాల్గొన్నారు.

## ముగిసిన బాలగుర్రప్ప ప్రతిష్ట మహోత్సవం

**ప్రజాపక్షం/నడిగూడెం :** మండలంలోని రామాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన బాలగుర్రప్పస్వామి, గంగమ్మ,చౌడమ్మ, శ్రీకృష్ణ,లక్ష్మి ,సరస్వతీ,నందీశ్వరుడు,పోతురాజుల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం శుక్రవారం వేదపండితుల పూజా కార్యక్రమాలతో ఘనంగా ముగిసింది. టిటిడి ఆలయ అర్చకులు శిష్య బృందం, వేరువేరు ప్రాంతాల నుండి వచ్చిన వేదపండితుల సమక్షంలో ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు.ప్రతిష్ట మహోత్సవం అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ప్రతిష్ట మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేసినవారికి కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు కుక్కడపు రంగయ్య వారసులైన వెంకటేశ్వరరావు(బాబు)ను, ప్రోగ్రెసివ్ జర్నలిస్టు అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు,మారిశెట్టి నరసింహారావు, రాజుల గురుస్వామి,మరెడ్డి వెంకటరెడ్డిలను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## కొనసాగుతున్న తిరుకల్యాణ మహోత్సవాలు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఆదివరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి ఆలయం నందు జరుగుతున్న అధ్యయన తిరుకళ్యాణ మహోత్సవములు శుక్రవారం ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. మహోత్సవములలో భాగంగా ఉదయం బాలభోగం, తీర్థగోష్టి,యాగశాలలో హోమం,మహాపూర్ణాహుతి, గోదాదేవి అమ్మవారికి నవకలశస్నాపనము, అభిషేకం, అర్చన వసంతోత్సవము, గోమాతకు గోపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ ఈవో ఎమ్.పి లక్ష్మణ్‌రావు, యజ్ఞాచార్యులు,ముడుంబై పవన్‌కుమారచార్యులు, శ్రీనివాసచార్యులు, నరసింహచార్యులు,మధుసూధనచార్యులు,లక్ష్మి నాధచార్యులు,ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారచార్యులు,మనోహర చార్యులు,ఉత్సవ కమిటీ సభ్యులు యరగాని భిక్షం, నరసింహారావు, గురవయ్య, బత్తిని వీరబాబు,పార్ధనబోయిన గంగయ్య,వేముల నరసింహారావు,మేరిగ కవిత,ఆలయ సిబ్బంది, భక్తులు, పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు బిజెపి కూటమిని ఓడించాలి



**ప్రజాపక్షం/కోదాడ :** రాజ్యాంగ పరిరక్షణకు బిజెపి కూటమిని ఓడించి వామపక్ష లౌకిక ప్రజాతంత్ర శక్తులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి అన్నారు.శుక్రవారం పట్టణంలోని సుందరయ్యభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం అమలు చేయలేదన్నారు. దేశంలో మతం పేరుతో మారణహోమం సృష్టించి దళితులు, గిరిజనులు, మహిళలపై దాడులు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో మోడీ దేశాన్ని సర్వనాశనం చేసి విదేశీ పెట్టుబడిదారులకు ఊడిగం చేశారని ఆమె విమర్శించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తీసివేయాలని కుట్రలో భాగంగా ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని ఫెడరలిజాన్ని రిజర్వేషన్లు తీసివేయాలని కుట్ర పన్నుతున్నారన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యవసర సరుకుల ధరలు పెంచి రైతాంగం, పేద ప్రజలపై తీవ్రమైన భారాలు మోపారని ఆందోళన వ్యక్తం చేశారు. తన ఎన్నికల వాగ్దానంలో నల్లధనం వెనక్కి తెస్తానని చెప్పి దాన్ని అమలు చేయకపోగా నల్ల కుబేరులకు దేశాన్ని దోచిపెడుతున్నారని ఆమె విమర్శించారు. రాష్ట్రాన్ని బిఆర్ఎస్ అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని అంధకారంలోకి సిఎం కేసీఆర్ నెట్టారన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవాలంటే వచ్చే ఎన్నికల్లో మోడీ సర్కారును ఓడించాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు, వ్యకాస జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, సిపిఎం పట్టణ కమిటీ సభ్యురాలు కుక్కడపు నళిని పాల్గొన్నారు.

# జాగృతి విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక





**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** భువనగిరి పట్టణంలోని జాగృతి డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం నిర్వహించినలో జాబ్ ప్లేస్ మెంట్ డ్రైవ్ లో వివిధ కళాశాలలకు చెందిన 150 మంది డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ప్లేస్ మెంట్ డ్రైవ్ లో జెన్‌ప్యాక్ట్ నుండి గోవర్ధన్ , క్యూస్ క్రాప్ నుండి వెంకశ్వర్లు, యానిక్ టెక్ సోల్యూషన్స్ నుండి నవీన్, ట్రికలర్స్ నుండి సాయి కృష్ణ, అజయ్ వంటి వివిధ ప్రైవేట్ కంపని లకు చెందిన రిక్రూట్ హెచ్ఆర్ ప్రతినిధులు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు కంపెనీలు విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు. ఇట్టి ప్లేస్ మెంట్ డ్రైవ్ లో వివిధ కంపనిలకు 44 మంది విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డా .బొజ్జ సూర్యనారాయణ రెడ్డి తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులు కనిష్టంగా 15000 నుండి గరిష్టంగా 35000 రూ.ల వరకు జీతం మరియు ఇతర అలవెన్సులు పొందుతారని తెలిపారు. విద్యార్థులు చివరి సంవత్సర పరీక్షలు ముగిసిన వెంటనే ఉద్యోగాలలో చేరవచ్చు అని కంపని ప్రతినిధులు తెలియచేసారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా .బొజ్జ సూర్యనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియచేసి,అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థాయి కి చేరుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ.మణిపాల్ రెడ్డి , అకాడమిక్ కోఆర్డినేటర్ సి.హెచ్. నవీన్ మరియు ఇతర అధ్యాపకులు బి .ఎల్మరెడ్డి , పి .వెంకష్ ,బి .ఉపేందర్ రెడ్డి, ఎం.సునీల్ , ఎం.శ్రావణి ,సి.హెచ్. శ్రీశ , ఖాలిద్ పాల్గొన్నారు.

## ఓటరు స్లిప్పుల పంపిణీ



**ప్రజాపక్షం/మర్రిగూడ :** జిల్లా ఎన్నికల అధికారి ఆదేశానుసారం మండలంలోని పోలింగ్ కేంద్రాలలో ఓటరు స్లిప్పుల పంపిణీ చేశారు. ప్రతి ఓటరికి ఓటరు స్లిప్పులు అందేవిధంగా చూడాలని బూత్ లెవెల్ అధికారులకు ఆదేశించారు.

## అద్దె భవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు



**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలోని అంగన్‌వాడీ కేంద్రాలు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు కొనసాగుతున్నాయి. కొన్ని గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో, అద్దె భవనాలలో కేంద్రాలను నడుపుతున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలని కోరుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించాలని ఎన్ని సార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్ళిన ఫలితం శూన్యంగానే మిగిలింది. గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ల పాలన నడుస్తున్న నేపథ్యంలో అంగన్‌వాడీ కేంద్రాలకు మెరుగైన వసతులు కల్పించి నూతన భవనాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## దివ్యాంగుడికి స్వచ్ఛందసేవా సంస్థ ఆధ్వర్యంలో కిరాణాషాపు



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** ప్రవాస భారతీయుల స్వచ్ఛంద సేవా సంస్థ హోప్ ఫర్ స్పందన ఆద్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం, ఇబ్రహీంపూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు గాయపడి సంవత్సరాల తరబడి మంచానికే పరిమితం అయిన బత్తుల సురేందర్ కి ఒక లక్ష యాభై వేల రూపాయల విలువతో న్యూజెర్సీ కి చెందిన అశ్విని మహాజన్ జ్ఞాపకార్థం దిలీప్ పల్ ఆర్థిక సహకారంతో కిరాణాషాపును ఏర్పాటు చేయించారు. దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఈ రోజు షాపుని సంస్థ సభ్యులు డాక్టర్ గణేష్ బాబు చేతుల మీదుగా ప్రారంబించడం జరిగిందని తెలిపారు. సంస్థ ఉపాధ్యక్షుడు లక్ష్మి నరసింహం కోట, సంస్థ సమన్వయకర్త డా. రఘు ఆరికపూడి, సంస్థ సభ్యులు హేమ శేఖర్, దయ్యాల మహేష్ సమక్షంలో ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ప్రవాస భారతీయులు, సంస్థ ఉపాధ్యక్షుడు లక్ష్మి నరసింహం కోట మాట్లాడుతూ బత్తుల సురేందర్ కి గడచిన రెండు సంవత్సరాలు గా యూరినల్ బ్యాగ్లు, డైపర్స్,కాటన్ రోల్,క్యాథటర్,బెటాడిన్ లతో కూడిన 10 రకాల వస్తువులను మెడికల్ కిట్ రూపం లో ఉచితంగా వారి ఇంటికి పంపిస్తున్నామని, ఈ రోజు స్వయం ఉపాధిలో బాగంగా కిరాణా షాపుని వారి ఇంటి దగ్గర పెట్టించడం జరిగిందని, రాబోయే రోజుల్లో మరింత సహకారం అందిస్తామని తెలియజేశారు. ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన హోప్ ఫర్ స్పందన సంస్థ సభ్యులందరికీ సురేందర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ముత్యాలమ్మ గుడి శంకుస్థాపన

**ప్రజాపక్షం/మాడుగులపల్లి :** నాగార్జున సాగర్ నియోజకవర్గ మాడుగులపల్లి మండల పరిధిలోని కన్నెకల్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి గుడి శంకుస్థాపనకు శుక్రవారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శంకుస్థాపన చేసిన అనంతరం గుడికి విరాళంగా 50 వేల రూపాయలు అందజేశారు అదేవిధంగా ఆలయ కమిటీ చైర్మన్ మారేపల్లి లక్ష్మి సుధాకర్ రెడ్డి 50 వేల రూపాయలు గుడికి విరాళంగా అందజేశారు. వారితో పాటు గ్రామానికి చెందిన దుర్గి జయలక్ష్మి 15వేలు, గాలింక శీను 15 వేలు, కటికం చెన్నయ పదివేలు,సర్నాల నాగరాజు పది వేలు, సర్నాల వెంకన్న పది వేలు,మాడుగుల జాన్ కుమార్ 5000గుడికి విరాళంగా అందజేశారు.

## లక్కీ డ్రాలో ఎంపికైన ఆరాధ్యకు అభినందన



**ప్రజాపక్షం/మాడుగుల పల్లి :** ప్రతి సంవత్సరం ఎస్సీ కార్పొరేషన్ వారు పేద విద్యార్థుల కొరకు కార్పొరేట్ విద్య అందించడానికి నిర్వహించే లక్కీ డ్రా లో ఈ సంవత్సరం నుండి మాడుగుల పల్లి మండలం గ్రామానికి చెందిన చిట్యాల ఆరాధ్య లక్కీ డ్రా లో ఒకటవ తరగతి ప్రవేశానికి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ రామాంతపూర్‌కు ఎంపికైంది. ఈ విధంగా ఎంపికైనందుకు మన నియోజకవర్గంలో ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి ఆరాధ్యను అభినందించారు. అదేవిధంగా తన తల్లిదండ్రులు గోపాల్ కవిత తన బిడ్డకు సీటు వచ్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రతి ఒక్కరూ ఈ చక్కని అవకాశాన్ని ప్రతి సంవత్సరము ఎస్సీ కార్పొరేషన్ వారు నిర్వహిస్తున్న లక్కీ డ్రా పద్ధతిని ఉపయోగించుకొని తమ బిడ్డలకు ఉన్నత విద్యను అందించాలని కోరారు.

## కాంగ్రెస్‌లో భారీ చేరికలు



**ప్రజాపక్షం/నూతనకల్ :** మండలంలోని పెదనెమిల గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి శుక్రవారం జెన్నారెడ్డి వివేక్ రెడ్డి ఆధ్వర్యంలో 46 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఎర్ర అంజిరెడ్డి, ముల్గురి వెంకన్న, గడ్డమీది సత్యానారాయణ, బి సాయిలుతో పాటు పలువురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకులు యాస జనతారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు రాములు గౌడ్, నాయకులు యాస మల్లారెడ్డి, సోమిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఐతగాని రాజు, సోమిరెడ్డి మల్లారెడ్డి, గుర్రం వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షులు మస్కాపురం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా మేడే ఉత్సవాలను నిర్వహించాలి

**ప్రజాపక్షం/మునగాల :** అంతర్జాతీయ కార్మికుల దినోత్సవమైన మేడే ఉత్సవాలను వాడవాడలా నిర్వహించాలని సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చల కూర స్వరాజ్యం కార్మికులకు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం మండల కేంద్రంలో సిఐటియూ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం షేక్ దస్తగిరి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా స్వరాజ్యం మాట్లాడుతూ కార్మికులకు పోరాడి సాధించు కున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా కుదిస్తూ బిజెపి ప్రభుత్వం కార్మికులకు నష్టం చేస్తున్న వారి హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో గద్దెదించి తగిన బుద్ధి చెప్పాలని కార్మికులకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు షేక్ సైదా,సెంట్రింగ్ యూనియన్ మండల నాయకులు కోళ్ల ఆంజనేయులు, సురభి రమేష్, అల్లి నాగరాజు పాల్గొన్నారు.

## 28న ముత్యాలమ్మ ఆలయ పూజ

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** ముత్యాలమ్మ ఆలయ నిర్మాణ భూమి పూజ మహోత్సవం ఈనెల 28న జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షుడు కోల సైదులు తెలిపారు. బుధవారం చేపట్టాల్సిన పనులను కమిటీ సభ్యులతో చర్చించి అనంతరం మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మశ్రీ పీసపాటి లక్ష్మీ గణపతి శాస్త్రి ఆధ్వర్యంలో ఆగమన శాస్త్ర ఆలయ వాస్తు భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్, కౌన్సిలర్ నాగలక్ష్మీ భార్గవ్‌లు హాజరవుతారన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ మెరుగు రోశయ్య, బీజేపీ నాయకులు బంటు సైదులు, వెంకన్న, సభ్యులు పాల్గొన్నారు.

## ఓటర్ స్లిప్‌ల పంపిణీ ప్రారంభం

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గ పరిధిలో ఓటర్ల స్లిప్పుల పంపిణి ప్రారంభమైందని ఆర్‌వో, ఆర్డీవో జి.శ్రీనివాస్‌రావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గంలో సుమారు 2,36,304 మంది పురుష, మహిళ ఓటర్లకు ఆయా పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌వోలకు పంపిణి బాధ్యత ఇచ్చామన్నారు. వారు ఇంటింటికి వెళ్లి తిరిగి ఇస్తారని తెలిపారు. స్లిప్పులను ఓటర్లు మే 13 వరకు భద్రపరుచుకోని అందరు పోలింగ్‌లో పాల్గొని పోలింగ్ శాతాన్ని పెంచాలని కోరారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రథమ చికిత్స కౌంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. వడదెబ్బకు గురికాకుండా ఓఆర్‌ఎస్ ప్యాకెట్ల పంపిణి చేస్తామన్నారు. ఆయన వెంట తహసీల్దార్ హరిబాబు, కార్యాలయ పరిపాలన అధికారి లక్ష్మీ ఉన్నారు.

## మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ కేంద్రం పరిశీలన




**ప్రజాపక్షం/నల్లగొండ :** లోకసభ ఎన్నికల సందర్భంగా నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ కేంద్రాన్ని, సోషల్ మీడియా, సువిధ, ఇంటిగ్రేటెడ్ డిస్టిక్ కంట్రోల్ రూమ్ , సి విజిల్ తదితర విభాగాలను జిల్లాకు నియమించబడిన ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి, ఎన్నికల వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్, పోలీస్ పరిశీలకులు అమోగ్ జీవన్ గాంకర్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటరావు ,సూర్యాపేట జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే, జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన, జిల్లా ఎస్‌పి చందనా దీప్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ నిర్వహిస్తున్న రిజిస్టర్లు, సోషల్ మీడియా ద్వారా ఇచ్చిన ప్రకటనల గుర్తింపు, పెయిడ్ న్యూస్ స్కానింగ్, రాజకీయ ప్రకటనలకు ముందస్తు అనుమతి తదితర రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. అనంతరం సోషల్ మీడియా విభాగాన్ని సందర్శించి సోషల్ మీడియా పోస్టింగ్‌లను పరిశీలన చేశారు. ఆ తర్వాత సువిధ ద్వారా ఇచ్చే అనుమతులు, సి విజిల్ యాప్ కు వచ్చిన ఫిర్యాదులు, పరిష్కారం, తదితర విభాగాల సందర్శన సందర్భంగా ఆయా రిజిస్టర్ లను తనిఖీ చేసి తెలుసుకున్నారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, ఎంసిఎంసి మెంబర్ సెక్రటరీ, డిపిఆర్ఓయు. వెంకటేశ్వర్లు, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతిరావు, ఇతర జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## కబ్జాకు గురైన చెరువు శిఖం భూమి గుర్తింపు



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** మండలంలోని వెంకటాద్రి పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని చెరువు శిఖం భూమి 16ఎకరాలు ఆక్రమణకు గురైందని శుక్రవారం నిర్వహించిన సర్వేలో తేలిందని ఆర్డీవో శ్రీనివాస్‌రావు, తహసీల్దార్ హరిబాబులు తెలిపారు. అదే గ్రామానికి చెందిన డి.శ్రీనివాస్ అనే వ్యక్తి చెరువు ఆక్రమణకు గురవుతుందని లోకాయుక్తకు ఫిర్యాదు చేయడం జరిగిందని, లోకాయుక్త ఆదేశాల మేరకు నీటిపారుదల శాఖ కోరడంతో ఆర్ఐ ఠాగూర్ రామకృష్ణ, సర్వేయర్ ఎండి.ఖాదిర్‌లు సర్వే నిర్వహించి చెరువు శిఖం 25.07 ఎకరాలు ఉండగా అందులో 16ఎకరాలు ఆక్రమణకు గురైందని అందులో 12.32ఎకరాలు సాగులో ఉందని సర్వేలో తేలిందన్నారు. నీటి పారుదల శాఖ అధికారులతో కలిసి ఫుల్ ట్యాంక్ లెవల్ ఏర్పాటు చేశారు. అలుగుకు మరమ్మతులు చేయడం వల్ల ఎఫ్‌టీఎల్ సాధ్యమైందన్నారు. సర్వేలో ఆక్రమణ గుర్తించి భూమి చుట్టు కంచె తవ్వాలని నీటి పారుద శాఖ అధికారులను ఆదేశించామన్నారు. సర్వేలో నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ వెంకటరమణ, ఏఈలు ఉన్నారు.

## ఫసల్ భీమా యోజన అమలుపై అవగాహన

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ఫసల్ భీమా యోజన పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని అర్థగణాంకశాఖ సంచాలకులు జి జయానందం అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఫసల్ భీమా యోజన అమలుపై ఉద్యానవన, భూగర్భజల శాఖ, మండల స్థాయిలో పని చేస్తున్న మండల ప్లానింగ్, గణాంక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం సాగు చేస్తున్న పంటల పరిస్థితి, దిగుబడుల్లో వస్తున్న తేడాలను, కారణాలను వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా భూగర్భజలమట్టం ఎంత మేరకు పడిపోయిందనే విషయాలతో పాటు ఏ మండలాల్లో భూగర్భజల వనరుల మీద ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారని అన్నారు. వాతావరణ అనుకూలిత పంటల గురించి జిల్లా ఉద్యానవన శాఖ అధికారితో చర్చించిన అనంతరం మాట్లాడుతూ డివిజన్ ఉప గణాంక అధికారులు, మండల ప్లానింగ గణాంక అధికారులు, మండల ప్లానింగ్, గణాంక అధికారులు వారు నిర్వహిస్తున్న పనులను, నైపుణ్యతను మెరుగు పర్చుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సంయుక్త సంచాలకులు డి శివకుమార్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఎల్ కిషన్, గణాంక అధికారి వి శ్రీనివాసరావు, ఉప గణాంక అధికారులు ఏ కిషన్, ఎం రాజేష్, వి రామారావు, టిఎన్‌జిఓ జిల్లా కార్యదర్శి దున్న శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌ఎ



**ప్రజాపక్షం/డిండి :** డిండి మండలంలోని తవక్లాపూర్ గ్రామ పరిధిలోని కొత్తతండాలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి గుడి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ బాలునాయక్‌ను ఆలయ కమిటి సభ్యులు శాలువాతో సన్మానించారు. అనంతరం మండలంలోని శేషాయికుంట గ్రామానికి చెందిన వరికుప్పల అంజయ్య కుమార్తె విహాహ వేడుకలలో ఎంఎల్‌ఏ బాలునాయక్ పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డిండి మండల అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, ఎంపిటిసి బిక్కునాయక్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/డిండి :** బైక్ అదుపుతప్పి బండరాయికి తగిలి వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే శుక్రవారం మధ్యాహ్న సమయంలో డిండి మండలంలోని చెరుకుపల్లి గేటు నుండి కందుకూరుకు వెళ్ళే మార్గంలో స్ప్లెండర్ బైక్ టిఎస్ 05ఈఎస్8240పై వెళ్తున్న ఎరుకలి వెంకటయ్య (48) తాను ప్రయాణిస్తున్న బైక్ అదుపు తప్పి పక్కనున్న బండరాయికి ఢీకిని తల పగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు డిండి ఎస్ఐ రాజు తెలిపారు. కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## మేడేను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/ నిడమనూరు :** ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, సిఐటియు మండల కన్వీనర్ కోమండ్ల గురువయ్యలు కోరారు. శుక్రవారం నిడమనూరులోని మార్కెట్ యార్డ్‌లో నిర్వహించిన మే డే సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులకు యాజమాన్యాలకు జరిగిన పోరాటంలో అనేకమంది కార్మికులు మరణించారని, వారి రక్తంతో తడిసిన గుడ్డను జెండాగా మార్చుకొని కార్మికులు ఎగరేసి యాజమాన్యాలకు ఎదురు ఓడ్డీ పోరాడారని వారన్నారు. నాటి నుంచి నేటి వరకు, కార్మికులకు కష్టజీవులకు,పేదలకు ఎర్రజెండా నే అండగా నిలబడిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా కార్మికులు కలిపి నిర్వహించే ఏకైక పండుగ మేడే దినోత్సవం అని, ప్రజలు, కష్టజీవులు,కార్మికులు, మేధావులు,విద్యార్థులు, రైతులు, విద్యావంతులు మేడే ఉత్సవాల్లో పాల్గొని జయప్రదం చేయాలని వారు సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు బొడ్డు లింగయ్య, గుత్తా శ్రీనివాస్ రెడ్డి, కోదండ చరణ్ రాజు. తోటపల్లిబాలనారాయణ,లక్ష్మయ్య,సత్యం,తదితరులు పాల్గొన్నారు.

## భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతా



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** తల్లిదండ్రుల ఆదరణ లేక సమాజంలో అనాధలుగా మిగిలిన చిన్నారులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే తన ముందున్న కర్తవ్యమని ఫెయిత్ బంజారా ఆశ్రమ ఛైర్మన్, సామాజికవేత్త ధీరావత్ హన్యానాయక్ అన్నారు. రూతు నిర్మల జన్మదినాన్ని పురస్కరించుకోని శుక్రవారం ఆశ్రమ చిన్నారులకు పండ్లు, మిఠాయిలు పంపిణి చేసిన అనంతరం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధ చిన్నారుల విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం వెలకట్టలేనిదన్నారు. మానవసేవయే మాధవసేవ అనే సూక్తిని ఆదర్శంగా తీసుకోని తన వంతుగా బాధ్యతగా సమాజ సేవకు శ్రీకారం చుట్టానన్నారు. కార్యక్రమంలో రమాబాయి, రాంబాబు, సైదులు, దానమ్మ, రహేలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఓటరు చైతన్యంపై ఫోటో ప్రదర్శన



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ ఆధ్వర్యంలో నల్లగొండలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఓటరు చైతన్యంపై ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డా. బొమ్మరబోయిన కేశవులు పరిశీలించారు. మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఘనశ్యామ్‌తో కలిసి ఛాయా చిత్ర ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబిసి వారు 1951 నుంచి దేశంలో జరిగిన ఓటింగ్ ప్రక్రియ ఓటర్లను చైతన్యం చేసేలా ఛాయా చిత్ర ప్రదర్శన ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ నెల 27 వరకు నిర్వహించనున్న ఈ ఫోటో ప్రదర్శనను విద్యార్థులు, యువత తప్పనిసరిగా వీక్షించాలని సూచించారు. ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి వొక్కరు తప్పని సరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలింగ్ రోజున సమయాన్ని వృధా చేయకుండా పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి, లైబ్రేరియన్ రాజారాం, ఎస్.హెచ్.పీ.ఎస్ నాయకులు అజ్మత్, రాజేందర్ , అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేద అమ్మాయి పెండ్లికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండలంలోని లక్ష్మీ దేవికాల్వ గ్రామంలో దామెర్ల సమత చిన్న తనంలో తల్లిదండ్రులు మరణించారు. ఆమే వివాహానికి కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్ల మెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి20 వేలు ,తుంగతూర్తి ఎమ్మెల్యే మందుల సామే లు10వేలు ,నారగోని అంజయ్య గౌడ్ గ్రామ సర్పంచ్ 10 వేలు పంపగా గ్రామశాఖ అధ్య క్షులు వల్లంభట్ల రవిందర్ రావు ,ఉపసర్పంచ్ కన్నెబోయిన గంగరాజు గురువారం పెళ్లి కూతురు సమతకు అందజేశారు. ఈకార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మగాని లక్ష్మయ్య, దామెర్ల పిచ్చయ్య, దామెర్ల వీరయ్య, అక్కెనపెల్లి నర్సయ్య,కంబాల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జహంగీర్ మృతి బాధాకరం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** మండల పరిధి లోని గుమ్మడవెల్లి గ్రామం మాజీ ఉప సర్పంచ్ షేక్ జహంగీర్ మృతి బాధాకరం అని దేవర కొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. షేక్ జహంగీర్ గుండెపోటుతో గురు వారం రాత్రి మరణించారు. శుక్రవారం ఎంఎ ల్‌ఏ బాలునాయక్ గుమ్మడవెల్లి గ్రామానికి వెళ్ళి జహంగీర్ పార్థివ దేహానికి పూలమాల వేసి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ముని సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పార్లమెంట్ కో ఆర్డినేటర్ ఎంఎ. సిరాజ్‌ఖాన్, జెడ్పిటిసి సల హాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, మాజీ ఎంపి టిసి బొడ్డుపల్లి సైదులు, మాజీ సర్పంచ్ పంగ మల్లయ్య, లాలునాయక్, అందుగుల ముత్యాలు, ఆదిరాల రాము, మల్లేపల్లి మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, కైసర్‌ఖాన్, పెద్ది శెట్టి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మొహినోద్దిన్‌ను పరామర్శించిన జర్నలిస్టులు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** జనం సాక్షి పత్రిక జర్నలిస్టు మొహినోద్దిన్ పెద్ద అన్న గుమ్మ డవెల్లి మాజీ ఉప సర్పంచ్ షేక్ జహంగీర్ గుండెపోటుతో గురువారం రాత్రి మరణిం చారు. కొండమల్లేపల్లి ప్రెస్‌క్లబ్ జర్నలిస్టు మిత్రులు కొంత మంది శుక్రవారం జహంగీర్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళుల ర్పించి, జర్నలిస్టు మొహినోద్దిన్‌ను పరామ ర్శించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఏరుకొండ రాము, ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి ముత్యాలు, ప్రధాన కార్యదర్శి నంద్యాల వెంకటేశ్వర్లు, కోశాధికారి చిలువేరు శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు చేపూరి కార్తీక్, భూతరాజు ఆంజనే యులు, పెద్దిశెట్టి మహేందర్, కుంభం గిరి, తోటపల్లి శ్రీను, ఆడెపు సతీష్ తదితరులు పాల్గొ న్నారు.

# అద్దె చెల్లించలేదని ఇఎస్ఐ డిస్పెన్సరీకి తాళం

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** అద్దె బకాయిలు చెల్లించ లేదని మిర్యాలగూడలోని ఈఎస్ఐ డిస్పెన్సరీకి భవన యజమాని తాళం వేశార. దీంతో శుక్రవారం వైద్య సేవలు నిలిచిపోయి రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వివరాల్లో వెళ్తే పట్టణంలోని సీతారాంపురంలో కార్మికు లకు వైద్య సేవలు అందించే ఈఎస్ఐ డిస్పెన్సరీ ఆసుప త్రికి 2017లో అద్దె భవనంలోకి మార్చారు. రెండు సంవత్సరాలపాటు సక్రమంగా అద్దె చెల్లించిన ఈఎస్ఐ ఉన్నతాధికారులు బడ్జెట్ లేదని గత 19 నెలలుగా అద్దె బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. వరంగల్ రీజియన్ పరిధిలో 15 డిస్పెన్సరీలు ఉండగా స్వంత భవనాలు పోను మిగిలిన అద్దె భవనాల్లో కొనసాగుతున్న డిస్పెన్సరీలకు గత కొన్ని నెలలుగా అద్దె బకాయిలు పెండింగ్‌లో పడ్డాయి. ఈ విషయమై గత ప్రభుత్వంలో ఉన్నతాధికారులు పలు మార్లు అద్దె బకాయిలు చెల్లించాలని కోరినా ఫలితం లేదు. ఈ విషయమై మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగా రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి నిధులు విడుదల చేయాలని పలుమార్లు కోరారు. అయినా అద్దె బకాయిలు రాకపోవడంతో భవన యజ మాని కర్నాటి కృష్ణ డిస్పెన్సరీకి తాళం వేశారు. 19నె లల బకాయిలు సుమారు రూ.8.33లక్షల వరకు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో వైద్య సేవలు నిలిచిపోవ డంతో రోగులు నిరాశతో వెళ్లారు.




**పలుమార్లు ఉన్నతాధికారులను అడిగాం ... యజమాని కృష్ణ**

తన భవనాన్ని 2017లో ఈఎసీఐ ఆసుపత్రి డిస్పెన్సరీకి అద్దెకు ఇచ్చాను. ముందు రెండు సంవత్సరాల పాటు సకాలంలో అద్దె బిల్లులు చెల్లించారు. 2019 నుంచి అప్పుడప్పుడు అద్దె బిల్లులు చెల్లిస్తున్నారు. అయినా ఓపిక పట్టాము. గత 19 నెలలుగా అద్దె బిల్లులు ఇవ్వక పోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. గతంలో సంవ త్సరానికి ఓసారి అద్దె చెల్లించేవారు. ఇప్పుడు ఏకంగా 19 నెలులగా అధికారులు అద్దె బిల్లులు ఇవ్వకపోవ డంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం. ఈ విష యంపై ఇప్పటికే ప్రభుత్వం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. తప్పని పరిస్థితిలో భవనానికి తాళం వేయాల్సి వచ్చింది.

**ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం... ఆసుపత్రి డాక్టర్ అరుణాచలం**

భవనం అద్దె బకాయిల విషయంపై ఇప్పటికే అనేక మార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఈ భవనా నికి నెలకు రూ.45,765 చొప్పున చెల్లిస్తున్నాం. గత 19 నెలలుగా అద్దె బకాయి ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈఎస్ఐ ఆసుపత్రులు, డిస్పెన్సరీల పరిస్థితి ఇంతే. ఈ విషయంపై ఇప్పటికే రీజియన్ డైరెక్టర్లకు సమాచారం ఇచ్చాము. నిధుల విడుదల కోసం అనేకమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాం. రీజినల్ జాయింట్ డైరెక్టర్ పెండింగ్ ఉన్న అద్దె బకాయిల చెల్లింపు కోసం ప్రయత్నాలు చేస్తు న్నారు.

## 50 లక్షలతో ఫంక్షన్ హాల్‌కు శంకుస్థాపన

**ప్రజాపక్షం/వేములపల్లి :** నల్లగొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన మిర్యాల రామ్మూర్తి బ్రదర్స్, పైడిమర్రి కేశవులు కలిసి శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగ ణంలో 50 లక్షల రూపాయలతో ఫంక్షన్ హాల్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయం సమీపంలో స్వామి వారి భక్తులు దేవాలయ ప్రాంగ ణంలో వివాహాలు చేసుకునేలగా దూర ప్రాంతాల నుండి వచ్చిన వారికి గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా ఫంక్షన్ హాల్ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఆమనగల్లు గ్రామం అభివృద్ధి చెందాలనే మంచి సంకల్పంతో శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో భక్తులు వివాహాలు పుట్టిన రోజు వేడుకలు మరెన్నో కార్యక్రమాలు చేసుకోవడానికి అనుకూలంగా ఉండాలని 50 లక్షల రూపాయలతో ఫంక్షన్ హాల్ నిర్మాణానికి సహకరించిన దాత మిర్యాల రామ్మూర్తి బ్రదర్స్ పైడిమర్రి కేశవులు కు దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు శాలువతో సత్కరించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వల్లంపట్ల అబ్రహం,మిర్యాల బిక్షమయ్య, కర్పూరం లక్ష్మీనరసింహ,వల్లంపట్ల కోటయ్య,పిల్లల కృష్ణయ్య, మాజీ సర్పంచ్ వల్లంపట్ల ప్రవీణ్,వార్డ్ మెంబర్ మెరుగు జాని,పెరుమళ్ళ నగేష్,గ్రామ పెద్దలు, యువకులు తది తరులు పాల్గొన్నారు.

## మేడే ఘనంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/అనంతగిరి :** అంతర్జాతీయ కార్మికుల దినోత్సవమైన మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించా లని సిఐటియూ మండల ప్రధాన కార్యదర్శి చిక్కుళ్ల ఉపేందర్ కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని త్రిపురవరం గ్రామంలో సిఐటియూ ఆధ్వర్యంలో మేడే సన్నాహక సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ కార్మి కుల సమస్యలను పరిష్కరించేందుకు సిఐటియూ అండగా ఉంటుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెల్ఫేర్‌బోర్డు నుండి వచ్చే సంక్షేమ పథకాలను కార్మికులకు వివరించారు.కార్యక్రమంలో పలువురు సిటిఐయూ నాయకులు పాల్గొన్నారు.

## ఎర్రజెండా బిడ్డను గెలిపించండి

**ప్రజాపక్షం/నాంపల్లి :** నాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా, బోయగూడెంలలో శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య చిచ్చు పెడుతూ మతతత్వాన్ని పెంచి పోషిస్తుందని అన్నారు. అదాని, అంబాని లాంటి పెద్ద మనుషులకు మాత్రమే దేశ సంపదను దోచి పెడు తున్నారని విమర్శించారు. దేశంలో వామపక్షాల బలం పెరిగితేనే పార్లమెంట్‌లో పేద ప్రజల వాణి సిపిఎం పార్టీ ఎంపిలు కొట్లాడతారని అందుకోసం ఎర్ర జ జెండా బిడ్డ ఎండి జహంగీర్‌ను గెలిపించి పార్లమెంట్‌కు పంపా లని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, కర్నే వెంకన్న, నాంపల్లి శంకర్, కే. యాదయ్య, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక



**ప్రజాపక్షం/దేవరకొండ :** డిండి మండలంలోని రామాంతాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తూం నర్సింహారెడ్డి, మాజీ ఎంపిటిసి తోటపల్లి వెంక టేష్, గ్రామశాఖ అధ్యక్షులు దామర్ల నాగరాజులతో పాటు 200మంది బిఆర్ఎస్ పార్టీని వీడి దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎంఎల్‌ఏ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, సినియర్ నాయకులు కుర్మారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ స్కూల్‌లో ఘనంగా గ్యాడ్యుయేషన్ డే



**ప్రజాపక్షం /వలిగొండ :** వలిగొండ మండల కేంద్రంలోని అంగ న్వాడీ 2, 6 కేంద్రాల్లో ఈసీసీ డే ను నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ గౌద ధనలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఆటపాటతో ఒత్తిడి లేని విద్యను అందిస్తు న్నట్లు తెలిపారు. అంగన్వాడీ సేవలు వినియోగించుకోవాలని తల్లులకు బాలింతలకు సూచించారు. వలిగొండ మండల కేంద్రం లోని అంగన్వాడీ 2, 6 కేంద్రాల్లో ప్రీస్కూల్ పిల్లలకు గ్రాడ్యుయే షన్ డే కార్యక్రమంలో అసెస్మెంట్ కార్డులు పంపిణి చేశారు. అంగ న్వాడీ స్కూల్ లను సద్వినియోగం చేసుకోవాలని టీచర్లు జి. బాల విజయ, సిహెచ్ సబిత సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లులు,బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## చామల గెలుపు కోరుతూ ఎన్నికల ప్రచారం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ జన్నాయి కోడే నాగేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు పోతగని మల్లేశం గౌడ్,,గుండేగాని ఐలయ్య,ఎద్దు వెంకన్న,నోముల వెంకట్ రెడ్డి,మురారిశెట్టిమల్లేశం, దొంతరబో యిన భాస్కర్, కోరె మల్లేష్,కనకయ్య, అశోక్,తవితి రాములు, వెంకన్న, వెంకశ్వర్లు, ఎలగందుల సైదులు,పాశం అనంత రేడ్డి,పిన్నింటి మోహన్ రెడ్డి,నోముల యాదగిరి,బొబ్బల అంజి రెడ్డి,రంగ శ్రీను, ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొలుగూరి రాజు, సత్యనారాయణ, బూడిది శేఖర్, దీగోజు శ్రీను, గట్టు శేఖర్, బాసని శంకర్, చేపూరి సాయి, కోరే యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** మండలంలోని తుక్కాపురం గ్రామానికి చెందిన యాట పాండు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. అతని భార్య ఆరు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణిం చింది. వారి పిల్లలు ముగ్గురు అమ్మాయిలు అనాధలయ్యారు. ఈ సంఘటన పట్ల తుక్కాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు పులిగిల్ల నర్సయ్య మానవత్వంతో స్పందించి మండలం లోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తనతో చదువుకున్న కొంతమంది మిత్రుల ద్వారా ఆర్థిక విరాళాలను సేక రించి పాండు యొక్క పిల్లలకి పోస్ట్ ఆఫీస్ లో 36వేల రూపాయ లను ఫిక్సడ్ డిపాజిట్ చేసి ఆ పిల్లలకి పాస్ పుస్తకాలను అందజే శారు. ఈ కార్యక్రమంలో పాండు యొక్క పిల్లలు యాట ప్రసన్న, యాట అక్షర వారి అమ్మమ్మ తాతయ్యలు అండాలు, మల్లయ్యలు పాల్గొన్నారు.

## పేద అమ్మాయి పెండ్లికి ఊరంతా అండ



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండలంలోని లక్ష్మీ దేవికాల్వ గ్రామంలో తల్లిదండ్రులు లేని సమత పెళ్లికి ఊరంతా అండగా నిలి చారు. గ్రామానికి చెందిన దామెర్ల లక్ష్మయ్య సైదమ్మ అనారో గ్యంతో ఇద్దరు మరణించారు. వారి అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయం చేయాలని గ్రామానికి చెందిన రజక సంఘం అధ్యక్షులు అక్కెనపెల్లి నర్సయ్య గ్రామ వాట్సప్ గ్రూప్ లో పోస్ట్ చేయగ స్పందించిన గ్రామస్తులు సుమారు లక్షా ఎనబైవేలు అందజేశారు. అట్టి డబ్బులతో అమ్మాయికి రెండు తులాల పుస్తెలతాడు, అర తులం చెవులకమ్మలు గురువారం అమ్మాయి ప్రతానానికి అక్కెన పెల్లి నర్సయ్య ఆద్వర్యంలో అందజేశారు. రాజకీయాలకు ,కులమ తాలకు అతీతంగా గ్రామస్తుల సహాయాన్ని సమత బందువులు అబినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# వేసవి సెలవుల్లో పాఠశాలలో పనులు పూర్తి చేయాలి



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** వేసవి సెలవుల్లోనే అన్ని పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా అన్ని పనులు పూర్తి చేయాలని డీఈవో బొల్లారం భిక్షపతి తెలిపారు. యాద్గార్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో మూత్రశాలల ఆధునీకరణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. పాఠశాల పునః ప్రారంభం నాటికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్, తాగునీరు సౌకర్యం, మైనర్ రిపేర్లు, మూత్రశాలల ఆధునీకరణ, అవసరాన్ని బట్టీ నూతన మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకోని తరుచుగా పాఠశాలలను సందర్శించి పనులు పర్యవేక్షించాలని ఆదేశించారు. మిర్యాలగూడ మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు వేగంగా చేస్తున్న పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి ఆదినారాయణను అభినందించారు. ఆయన వెంట ఎంఈవో బాలాజీనాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

## ఆర్థికసాయం అందజేసిన ఎంఎల్ఎ



**ప్రజాపక్షం/తిరుమలగిరి :** మండల పరిధిలోని తాటిపాముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బందిల్లి సోమయ్య శుక్రవారం మరణించారు. విషయం తెలుసుకున్న తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ సోమయ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, నాయకులు మూల రవీందర్ రెడ్డి, ఎర్ర యాదగిరి, ధరావత్ జమ్మిలాల్ నాయక్, పేరాల వీరేష్, నాయిని కృష్ణ, బాకీ సర్జన్, పత్తిపురం సుధాకర్ రెడ్డి, గడ్డి దిలీప్, గిలకత్తుల రాము గౌడ్, కంబాల రాకేష్ తదితరులు ఉన్నారు.

## ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



**ప్రజాపక్షం/చివ్వెంల :** ఆధ్యాత్మికతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పాచ్యనాయక్ తండాలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండాలో ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో శుభసూచికమన్నారు. తండా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణా రెడ్డి, ధరావత్ వీరన్న నాయక్, పద్మ, మంగ్త నాయక్, విజయశ్రీను, వీరన్న, వాలు, రమేష్, లాలు, బాలు, మల్సూర్, జాను, సుక్యా, బాషా, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఎ



**ప్రజాపక్షం/ రామన్నపేట :** మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన నక్క శ్రీశైలం కుమారుడు కృష్ణ వివాహ వేడుకకు ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పూస బాలకిషన్, జినుకల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మేడేను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం / సూర్యాపేట :** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కృష్ణాటాకీస్ సమీపంలోని సీతారాంపురంలో నిర్వహించిన సిపిఎం పార్టీ వన్ టౌన్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో 18 గంటల పని విధానాన్ని వ్యతిరేరంగా 8 గంటల పని విధానం కావాలని కార్మికులు సమ్మె చేస్తే యాజమాన్యం పోలీసులు జరిపిన దాడిలో తమ రక్తాన్ని చిందించి పోరాడి కార్మికులు తమ హక్కులను సాధించుకున్నారని గుర్తు చేశారు. అప్పటి నుండి నేటి వరకు కార్మికులు మే 1న కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. మేడే ఉత్సవాల్లో ఉన్ని వర్గాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, దండా వెంకట్ రెడ్డి, వన్ టౌన్ కార్యదర్శి వల్లపుదాసు సాయి కుమార్, నాయకులు మామిడి పుల్లయ్య, అర్వపల్లి లింగయ్య, మామిడి సుందరయ్య, భాగ్యమ్మ, రాణి, శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వైస్ ఎంపిపి



**ప్రజాపక్షం / మోటకొండూర్ :** మోటకొండూరు మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఇల్లందుల మల్లేష్ గౌడ్ బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డిల సమక్షంలో యాదగిరి గుట్టలోని ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.బీర్ల అయిలయ్య, యాదగిరి గౌడ్ ,సంజీవరెడ్డి లు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మోటకొండూరు మండలంలోని మాటూర్ గ్రామానికి చెందిన ఇల్లందుల మల్లేష్ గౌడ్ మాజీ ఎంపీటీసీ అంబాల శ్రీనివాస్ లతో పాటు 100మంది బి ఆర్ ఎస్ కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ లో చేరారు. మోటకొండూరు మండలంలోని మాటూర్ లో బి ఆర్ ఎస్ పార్టీకిబారీ షాక్ తగిలినట్లైంది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకార్తలు పాల్గొన్నారు.

## పిఓ, ఎపిఓ, ఒపిఓల రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ



**ప్రజాపక్షం/యాదాద్రిప్రతినిధి :** భువనగిరి పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా సాధారణ పరిశీలకులు రాబర్ట్ సింగ్ క్షేత్రిమయుమ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనమంతు కే.జెండగే సమక్షంలో పిఓ, ఎపిఓ, ఒపిఓల రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ శుక్రవారం నాడు జిల్లా కలెక్టరు కార్యాలయములో నిర్వహించబడింది. భువనగిరి జిల్లాలోని 17 మండలాలకు సంబంధించి భువనగిరి, ఆలేరు పూర్తి అసెంబ్లీ సెగ్మెంట్లు, తుంగతుర్తి, నకిరేకల్, మునుగోడు పాక్షిక అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి 816 పోలింగ్ కేంద్రాలకు గాను పోలింగ్ విధుల నిర్వహణకు 3856 మంది సిబ్బందిని రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా సంబంధిత అసెంబ్లీ సెగ్మెంట్లకు కేటాయించబడింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



**ప్రజాపక్షం/నాంపల్లి :** మండల పరిధిలోని శుంకిశాల గ్రామానికి చెందిన ఆడపల్లి సత్యనారాయణ రేణుక కుమార్తె సంధ్యారాణి కిరణ్ వివాహ వేడుక మల్లేపల్లి సాయికృప ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జరిగింది. ఈ వివాహా కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏరెడ్ల రఘుపతిరెడ్డి, మాజీ ఎంపిపి పూల వెంకటయ్య, మండల అధ్యక్షులు కత్తి రవీందర్‌రెడ్డి, నిమ్మల వెంకట్ రెడ్డి, దుర్గయ్య, సినియర్ నాయకులు శివారెడ్డి, ఏడుకొండలు, ఆంజనేయులు, ముత్తయ్య, యాదయ్య, వెంకటయ్య, సుఖేందర్, శ్రీను పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన యాదగిరిగౌడ్



**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని హైమావతి ఫంక్షన్ హాల్‌లో గురువారం నల్ల నరసయ్య కుమార్తె వివాహానికి ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరిగౌడ్ హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు తాడిచెట్టి ప్రభాకర్ మరణించడంతో ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాంరెడ్డి, కో ఆప్షన్ షర్ఫోద్దిన్, సినియర్ నాయకులు వెంకన్న, ప్రకాష్, దశరథ, రవికుమార్, గ్రామశాఖ అధ్యక్షులు యాదగిరి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/ రామన్నపేట :** బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే వీరేశం అధ్యక్షతన గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సింగిల్ విండో ఛైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, ఇంద్రపాలనగరంజ, బాచుప్పల్ మాజీ సర్పంచ్‌లు కాటేపల్లి సిద్ధమ్మయాయ్య, బొక్క కృష్ణవేణిపురుషోత్తంరెడ్డి, టీడీపీ నాయకులు తాల్లపల్లి సత్తిరెడ్డిలు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే వారికి కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుత్తా నర్సిరెడ్డి, కొండ శేఖర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన సీనియర్ నాయకులు జనార్ధన్‌రెడ్డి



**ప్రజాపక్షం /వలిగొండ :** వలిగొండ మండలం అరూర్ గ్రామానికి చెందిన మజీ యంపిపి,మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిట్టెడి జనార్ధన్ రెడ్డి,మాజీ పిఏసిఎస్ చైర్మెన్ వెంకట్రాం రెడ్డి,జనుకల మాజీ యంపిటిసి బైకాన్ ముత్యాలు,సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి,మత్స్యగిరి గుట్ట మాజీ ధర్మకర్త ఎలిమినేటి యాదగిరి,కోఆప్షన్ మెంబర్ వోరుగంటి రామచంద్రు,వార్డు మెంబర్ పాండల రమేష్,మాజీ గౌడ సంఘం అధ్యక్షులు ఎర్ర వెంకయ్య గౌడ్, పాల సంఘం చైర్మెన్ జక్కిడి నర్సిరెడ్డి,మాజీ పాల సంఘం చైర్మెన్ చిట్టెడి రాంచంద్రా రెడ్డి, ముదిరాజ్ సంఘం వలిగొండ అధ్యక్షులు బండి రవి, గ్రామ పంచాయితీ కోఆప్షన్ మెంబర్ ఫైళ్ల బుచ్చిరెడ్డి,మాజీ వార్డు మెంబర్ పగిడి మహిపాల్,జాడ నవీన్ 100మంది బిఆర్ఎస్ పార్టీని వీడి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అరురు గ్రామంలోనే కాకుండా వలిగొండ మండలం లో టీఆర్ఎస్ పూర్తిగా తుడుచుకుపోయినదని ఆయన అన్నారు. ఛిటిడి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, యంపిపి నూతి రమేష్ రాజు, మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, గరిసె రవి, తుమ్మల యుగేందర్ రెడ్డి, గుర్రం లక్ష్మా రెడ్డి,పల్సం సతీష్ గౌడ్, శివశాంత్ రెడ్డి, కుంభం వెంకటపాపి రెడ్డి, యంపిటిసి బెలిదె నగేష్, కాసుల వెంకష్, బత్తిని లింగయ్య, మైసోల్ల ప్రవీణ్ పాల్గోన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బోనగిరి నియోజకవర్గ నాయకులు



**ప్రజాపక్షం /భువనగిరిరూరల్ :** గాంధీభవన్లో అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, కమిటీ సభ్యులు పిసిసి వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కోదండ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన భువనగిరి మాజీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల లింగం యాదవ్, బొల్లెపల్లి మాజీ సర్పంచ్ గోదా శ్రీనివాస్ గౌడ్, చందుపట్ల మాజీ సర్పంచ్ చిన్నం శ్రీనివాస్ కుర్మా చేరారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఓ బి సి మాజీ అధ్యక్షులు గోద రాహుల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా నాయకులు గోద నరేందర్ గౌడ్, గోదా పెద్ద మల్లేష్ గౌడ్, తదితరులు, ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు.